Bammera Pothana
సెప్టెంబరు 19, 2023, మంగళవారం
EVENING DIGITAL EDITION
..first rural news portal in telangana
పాలకుర్తి ఎక్స్‌ప్రెస్ న్యూస్
PALAKURTHI EXPRESS NEWS
సాయంకాల ముచ్చట్లు


ఝాన్సీరాజేందర్‌రెడ్డి గారు
శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి గారు
- మన పాలకుర్తి నియోజక వర్గ స్థానిక

పాలకుర్తిలో ముందస్తు ఎన్నికల వాల్ రైటింగ్ యుద్ధం

పల్లెల్లో నిండుకుంటున్న గోడ ప్రచారాలు

దేవరుప్పుల: అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే పాలకుర్తి నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ వాల్ రైటింగ్ యుద్ధం మొదలైంది. బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఖరారు కావడంతో ముందస్తుగానే వాల్ రైటింగ్ మొదలుపెట్టారు. ఎన్నికల వాతావరణాన్ని తలపించేలా తన అధికార యంత్రాంగాన్ని వినియోగించుకుంటూ ప్రత్యర్థులకు అవకాశాలు లేకుండా తన గెలుపు బావుటగా తిరుగులేకుండా కసరత్తులు ప్రారంభించారు. ఇందుకు భిన్నంగా చాపకింద నీరులా ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తనదైన శైలిలో కాకలుతీరని రాజకీయనేతగా పేరొందిన ఎర్రబెల్లిని ఎదుర్కోనేందుకు పావులు కదుపుతూ ప్రచారంలో దూసు కపోతున్నారు. ఈ క్రమంలోనే ఇరువురు పోటాపోటీగా విస్తృత సమావేశాలు, పార్టీ ఫిరాయింపులు, ఎత్తుగడల రాజకీయాలు జోరందుకోవడంతో పాటు ప్రజలకు ముందస్తుగానే తమ అభ్యర్థిత్వాలను కోరుతూ వాల్‌రైటింగ్ కొనసాగిస్తున్నారు. ఓ వైపు య్రఝూన్సీరెడ్డి పౌరసత్వంపై ప్రత్యర్థుల దుష్ప్రచారాలను ఎండగట్టేందుకు పాలకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే టిక్కెటు ఖరారు అయిందనే సంకేతాలు ఇచ్చేలా అధికార బీఆర్ఎస్ పార్టీకి తీసిపోకుండా విస్తృత వాల్‌రైటింగ్ దూసుకపోతుంది, ఓ వైపు బీఆర్ఎస్ చేసిన పనులపై కాంగ్రెస్ అమలు చేయబోయే పథకాలపై పోటాపోటీగా గ్రామాల్లో వాల్‌రైటింగ్ రాస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దేవరుప్పుల మండలం సింగరాజుపల్లిలో కాంగ్రెస్ వాల్‌రైటింగ్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తుడిపివేసిన విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకోవడం వేడెక్కిన ఎన్నికల రాజకీయానికి అద్దం పడుతుంది.

POLICE STATION DEVARUPPULA
POLICE STATION

సింగరాజుపల్లిలో కాంగ్రెస్ వాల్‌రైటింగ్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తుడిపివేసిన విషయమై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుల చేసిన నాయకులు


ఆడ బిడ్డలకు దయన్న కానుక కుట్టు మిషన్ల కానుక
శ్రీ ఎర్రబెల్లి దయన్న గారు

మెగా జాబ్ మేళాను జయప్రదం చేయండి

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం

జనగామ జిల్లా: దేవరుప్పుల మండలం కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు పందేనబోయిన మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు.మండల యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్ అధ్యక్షతన రేపు బుధవారం మన పాలకుర్తి లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాము. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం నిరీక్షణతో ఎదురుచూస్తున్న మన నిరుద్యోగ యువతకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ మనకు మంచి సువర్ణ అవకాశం కల్పిస్తుంది ఈ మేళాలో 82 మల్టీ నేషనల్ కంపెనీ (ఎంఎన్సి) లు, దేశవాళీ కంపెనీలు పాల్గొని, పరీక్షించి తమకు కావాల్సిన ఉద్యోగార్థులను ఎంపిక చేసుకుని మంచి వేతనాలతో కూడిన ఉద్యోగాలు ఇవ్వనున్నాయి. కావున మన నియో జకవర్గ నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశన్ని ఉపయోగించుకుని ఉద్యోగాలు సాధించాలని కోరుతున్నాను. తేది: 20-09-2023, స్థలం: బృందా వన్ గార్డెన్ పాలకుర్తి ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డి నేటర్ గుండె రమేష్. మండల సోషల్ మీడియా అధ్యక్షులు దాసగాని భరత్ గౌడ్. మండల యూత్ ఉపాధ్యక్షులు మహమ్మద్ యాకూబ్ పాషా. మండల యువజన నాయకులు పానుగంటి కృష్ణ. మేడా రామ్ దయాకర్. అంబాల యాకన్న. నీలారపు శ్రీకాంత్. జోగు ప్రదీప్.కారుపోతుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

ఎస్సీవర్గీకరణ పట్ల బీజెపి,కాంగ్రెస్‌లు వైఖరి వెల్లడిచాలి

MRPS MSP ఆధ్వర్యంలో
నిరసన దీక్షలు

దేవరుప్పుల: ఎస్సీవర్గీకరణ సాధన పట్ల బీజెపి, కాంగ్రెస్ పార్టీలు వైఖరీ వెల్లడించాలని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బస్వ మల్లేషమ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ వద్ద పార్లమెంటులో ఏస్సీ వర్గీకరణబిల్లు ఆమోదించాలని డిమాండ్ చేస్తూ మండల అధ్యక్షులు పడమటింటి నరసింహ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టగా సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మల్లిఖార్జున్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొంగరి రాములు జేరిపోతుల కిష్టయ్య రాపాక మల్లేష్పరశురాములు మణుగూరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

పెద్దవంగర: మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మంగళవారం మండలంలోని వడ్డ కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిక చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి సతీష్ యూత్ నాయకులు తన్నీరు వేణు ఆధ్వర్యంలో వడ్డె కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యకర్తలు. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు బండారి వెంకన్న, వడ్డే కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ దంతాలపల్లి రవి, గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ వెంకన్న,దండుగల ఎల్లయ్య గ్రామ వార్డు మెంబర్లు దంతాలపల్లి ఎల్లయ్య, సోమ్లా నాయక్, గ్రామ యూత్ నాయకులు యాకన్న, కార్యకర్తల సమక్షంలో నియామకం చేపట్టారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా దంతాలపల్లి ఉపేందర్, ఉపఅధ్యక్షునిగా బొల్లు వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా భాష బోయిన యాకయ్య, కోశాధికారిగా జాటోత్ చందర్,తుర్క భాస్కర్, కార్యవర్గ సభ్యులు గా దంతాలపల్లి సోనర్సయ్య ఓర్సు ఎల్లయ్య మద్దెల వెంకటసోములు, ఆంగోత్ లచ్చిరాం మేకల రమేష్, బీసీ సెల్ గ్రామ అధ్యక్షునిగా ముత్తినేని సోమేశ్వర్, ఎస్టీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా చందర్,మైనార్టీ సెల్ అధ్యక్షునిగా రంజాన్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు దంతాలపల్లి వెంకట నర్సు, దంతాలపల్లి శీను, తురకష్టఫర్, దండగల మైసయ్య దంతాలపల్లి లక్ష్మయ్య, బాలాజీ సోమల నాయక్ బాలాజీ మద్దెల సోమయ్య దంతాలపల్లి లక్ష్మయ్య గ్రామ యూత్ నాయకులు దంతాలపల్లి ప్రశాంత్ గద్దల సతీష్ కొమ్ము శ్రీకాంత్ కందుకూరు చింటూ దంతాలపల్లి రమేష్ బంగాళ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

పెద్దవంగర: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆవుతాపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కలకోట్ల చిరంజీవి అన్నారు. మంగళవారం అవుతాపురం ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు రాగిజా వాను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం మాట్లాడారు. ఈ రాగిజావా పంపిణీ పథకం చాలామంచి కార్యక్రమం అని, ఇది పెరిగే పిల్లలకు అవసరమైన అన్ని పోషకాలు, మినరల్స్ ను అం దించి పిల్లల్లో తెలివైన వారుగా చురుకైనా వారుగా తయారు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దేశ గమనాన్ని మార్చడంలో అంబేద్కర్ పాత్ర ఎనలేనిది



తొర్రూరు: భారత రాజ్యాంగ నిర్మాతగా, దేశ గమనాన్ని మార్చడంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోషించిన పాత్ర ఎనలేనిదని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్ కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా, డివిజన్ కమిటీల ప్రతినిధులను సంఘ జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్ కుమార్ ఆధ్వర్యంలో నియమించారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహంకాళి అశోక్, జిల్లా కోశాధికారిగా పందుల జంపయ్య, డివిజన్ అధ్యక్షునిగా మహంకాళి సురేష్ లను నియమించారు. వారికి పవన్ కుమార్ నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వర్ణం, కులం పేరుతో వివక్ష, అంటరానితనాన్ని చిన్నతనం నుంచే ఎదుర్కొన్నా.. ఏనాడూ వెనకడుగు వేయని ధీరోదాత్తుడు అంబేద్కర్ అని వెల్లడించారు. సమాజంలో నెలకొన్న అజ్ఞానం, అంధకారాలను చీల్చుకుంటూ జ్ఞానపు వెలుగులు విరజిమ్మిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అసమానతలు లేని ఆధునిక భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు, సమస్త వ్యవస్థల్లో సమాన హక్కుల కోసం జీవితకాలం పరితపించిన ఆదర్శమూర్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో, మహనీయుని ఆశయాలను కొనసాగించడంలో అంబేద్కర్ యువజన సంఘం ముందంజలో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాయిశెట్టి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గారె గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు నెమ్మది వెంకన్న, నాయకులు బండ కిరణ్, మంగళపల్లి వెంకటకృష్ణ, శ్రీనివాస్, రాము, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 19, 2023, మంగళవారం
EVENING DIGITAL EDITION
Bammera Pothana
..first rural news portal in telangana
పాలకుర్తి ఎక్స్‌ప్రెస్ న్యూస్
PALAKURTHI EXPRESS NEWS
సాయంకాల ముచ్చట్లు

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

పాలకుర్తి, ఎక్స్ ప్రెస్ న్యూస్: పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీవర్గీకరణ ప్రవేశపెట్టాలని బీజేపీ ప్రభుత్వాన్ని మాదిగ జర్నలిస్ట్ ఫోరం పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎడవెల్లి సోముమాదిగ డిమాండ్ చేశారు.పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం సోమి మాదిగ మాట్లాడుతూ బీజేపీ ప్రభత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఆరునెలలో జాతీయ స్థాయిలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెడుతమని చెప్పిన బీజేపీ మాట నిలబెట్టుకోవాలని అన్నారు.70 ఏళ్ళలో మాదిగలకు రాని ఉద్యోగాలు చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో చేసిన వర్గీకరణతో ఒక్క ఎడాదే 20 వేల ఉద్యోగాలు మాదిగలకు,మాదిగ ఉపకులాలకు వచ్చాయి.జాతీయ స్థాయిలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణను రద్దు చేయడంతో మాదిగలకు,మాదిగ ఉపకులాలకు అన్నిరంగాలలో అన్యాయం జరగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు.అంబేద్కర్ అశయాలను అనుసిరుస్తామని చెప్పకుంటున్న ప్రధాని మోది వెంటనే పార్లమెంట్ సమావేశాలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని అన్నారు. లేనిచో మాదిగల,మాదిగల ఉపకులాల ఉగ్రరూపంను బీజేపీ రుచిసూస్తాదని హెచ్చరించారు.

జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

జీఈసీఓ విజయ కుమారి

Spell - 1
Venue:
19-0
-09-2023 వరకు
KGBV - THOR
MAHABUBABAD
కస్తూరిబా గాం
యం - తొర్రూరు

తొర్రూరు: విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా జెండర్ అండ్ ఈక్విటీ సమన్వయకర్త విజయ కుమారి తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో జీవన నైపుణ్యాలపై అవగాహన శిబిరం ప్రారంభమైంది. ఈనెల 25న శిబిరం ముగియనుంది. ముఖ్యఅతిథిగా హాజరైన జీఈసీఓ విజయ కుమారి మాట్లాడుతూ... బాలికలకు కౌమార దశ ఎంతో ముఖ్యమని, ఈ దశలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం అవసరమని తెలిపారు. విద్యా నైపుణ్యాలు పెంపొందించుకోవడంతోపాటు స్వీయ అవగాహన, తమను తాము తెలుసుకోవడం, భావోద్వేగాల నియంత్రణ, భావవ్యక్తీకరణ వంటి అంశాలపై అవగాహన అవసరమన్నారు. విద్యార్థులు తీసుకునే నిర్ణయాల పర్యవసానాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి బొజ్జ శైలజ, ఆర్పీలు శ్రీదేవి, దుర్గాభవాని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి

LIONS INTERNATIONAL
BEST WOMEN CLUB
LC THORRUR SEVA THARUNI

తొర్రూరు: సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్. నాగవాణి తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు చంద్రశేఖర్ ఆర్య, రాజేశ్వరీల జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా తరుణి అధ్యక్షురాలు వజినెపల్లి శైలజ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు, స్థానికులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా నాగవాణి మాట్లాడుతూ.... మానవ సేవే మాధవ సేవా అనే దృక్పథంతో ప్రతి ఒక్కరూ కృషి చేసి సమాజంలో సామాజిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని కోరారు. అవసరార్థులను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జ్వలిత, డాక్టర్ రేణుక, డాక్టర్ నందన , డాక్టర్ మాధవి, హంగర్ రిలీఫ్ కోఆర్డినేటర్ దామెర సరేష్ , కార్యదర్శి శ్రీదేవి రెడ్డి, కోశాధికారి రజనీ, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రేవూరి శ్రీదేవి, రాజ సుకన్య, క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్ , శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రకటనలకు గ్యారెంటీ లేదు

పాలకుర్తి నియోజకవర్గ BRS అభ్యర్థి
జై జై KCR

రాయపర్తి: కాంగ్రెస్ వాళ్లు అధికారం కోసం పడరాని పాట్లు పడుతున్నారని, వారు చేసే ప్రకటనకు ఎలాంటి గ్యారెంటీ లేదని బీఅర్ఎస్ మండల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మొన్నటి సోనియా గాంధీ సభలో జాతీయ పార్టీ లాగా కాకుండా క్రింది స్థాయిలో విధానాలు ఉన్నాయన్నారు. బీఅర్ఎస్ సంక్షేమ పథకాలను కాపీ కొట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్న రాష్ట్రాలలో ఈ పథకాలు అమలు చేస్తేనే ఇక్కడి ప్రజలు నమ్ముతారన్నారు. మొన్న కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇక్కడ ప్రకటించిన పథకాలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. బీఅర్ఎస్ ప్రవేశపెట్టిన గొప్ప పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం కోసం పడరాని పాట్లు పడుతున్నా వారు చెప్పే మాయ మాటలు ప్రజలు నమ్మరన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి ఎంపీటీసీ ఐత రాంచందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, సర్పంచులు లేతాకుల సుమతి యాదవరెడ్డి, కుక్కల భాస్కర్, చిన్నాల తారశ్రీ రాజబాబు, నాయకులు మచ్చ సత్యం, ముద్రబోయిన సుధాకర్, పరుపాటి రవీందర్ రెడ్డి, పోగులకొండ వేణు, చందు రామ్, సతీష్, గూడెల్లి వెంకన్న, పోలెపాక బిక్షపతి, ఐత రవి, తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడు తండ్రికి ఆర్థిక సాయం

కొడకండ్ల: మండల కేంద్రానికి చెందిన 2002-03 పదో తరగతి కి చెందిన బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మిత్రుడు తండ్రికి ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. తమతో కలిసి చదువుకున్న అంబదాస్ తండ్రి ఎన్నం సత్తయ్య అనారోగ్యానికి గురికాగా తమ వంతుగా పోగుచేసిన రూ.20,100 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మిత్రుల ఆపద సమయాల్లో తమ వంతుగా అండగా ఉంటామని సంస్థ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చెరుకు సంధ్య, ఉపాధ్యక్షుడు గౌడుగు శ్రీను, సహాయ కార్యదర్శి నరమెట్ట మమత, ఈసీ మెంబర్లు అరుణ్ గోపాల్, షేక్ అక్బర్ పాల్గొన్నారు.

బీసీలకు ప్రాధాన్యమివ్వాలి

తొర్రూరు: పదవుల పంపకాల్లో కాంగ్రెస్ నాయకత్వం బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు మేరుగు మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీకొండ శ్రీనివాస్, మల్లేశం మాట్లాడుతూ... కాంగ్రెస్ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తన సామాజిక వర్గానికే అధిక ప్రాధాన్యమిచ్చి పార్టీ లోని బీసీ నేతలను పట్టించుకోవడంలేదని ఆరోపిం చారు. నియోజకవర్గంలో, తొర్రూరు మండలంలో బీసీలది మెజారిటీ వాటా అని, అత్యధికులైన బీసీ లను ఝాన్సీ రెడ్డి విస్మరించడం శోచనీయమన్నారు. గతంలో కాంగ్రెస్ అభ్యర్థి జంగా రాఘవరెడ్డి ఓటమికి కారకులైన నాయకులనే నమ్మి ముందుకు సాగుతుందని, అది ఆమెకు ప్రమాదంగా మారుతుందని తెలిపారు. పార్టీకి నియోజకవర్గ బాధ్యులు లేని సమయంలో తొర్రూరు మండలంలో ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో కాపాడటం లో మండల అధ్యక్షుడు చెవిటి సుధాకర్ చిత్తశుద్ధితో కృషి చేశారని గుర్తు చేశారు. ఝాన్సీ రెడ్డి వర్గంలో మండల అధ్యక్షునిగా చలామణి అయిన జక్కుల రామ్ రెడ్డి పార్టీకి ద్రోహం చేశాడని, ఖాళీ అయిన స్థలంలో సమర్థుడైన సదాకర్ ను మండల అధ్యక్షునిగా నియమించాలని డిమాండ్ చేశారు. అందరినీ కలుపుకొని పోతేనే కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు సాధ్యమని తెలిపారు. లేనిపక్షంలో గతి ఎన్నికల్లో ఎదురైనా చేదు అనుభవమే మరో మారు ఝాన్సీ రెడ్డికి ఎదురవు తుందని స్పష్టం చేశారు. సధాకర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ అభివృద్ధి కోసం, కార్యకర్తలను అధికార పార్టీలోకి వెళ్లకుండా కృషి చేశానని, తన కృషికి తగ్గ గుర్తింపు దక్కడం లేదని తెలిపారు. తాను బీసీ నేతను కావడం వల్లే ఝాన్సీ రెడ్డి తనను పట్టించుకోవడంలేదని తెలిపారు. పార్టీ కోసం జైలుకు సైతం వెళ్లానని గుర్తు చేశారు. మండల అధ్యక్షునిగా తనను నియమించేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని స్పష్టం చేశారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అలువాల సోమయ్య, సీనియర్ నాయకులు నల్లమాస సమ్మయ్య, కోటగిరి సుదర్శన్, మాచర్ల శ్రీనివాస్, ప్రతి కంఠం దేవేందర్ రాజు, బచ్చలి లక్ష్మణ్, రాంపల్లి రవి, బొలగాని శ్రీనివాస్, రాయిపల్లి రాజు, నలమాస వీరబాబు, మందపురి చంద్రమౌళి, గట్టు కొమురయ్య, నాయకులు ఎర్రబోయిన వెంకన్న, రాములు, నందా నాయక్, అబ్బాస్, శ్రీకాంత్, రంగయ్యలు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బి.ఆర్.ఎస్‌లో చేరిక

కొడకండ్ల: మైదాం చెరువు తండా గ్రామపంచాయతీ లోని బడి తండాకు చెందిన కాంగ్రెస్ ,బీజేపీ పార్టీ కార్యకర్తలు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో మంగళవారం బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు తండాకు చెందినజాటోత్ సతీష్, ధరావత్ అశోక్ విజయ్,సురేష్, సుమన్, అజయ్, చందు లాల్, విజయ్ గణేష్, నితిన్ చంద్ర, సంతోష్, ప్రవీణ్, గణేష్ నాగేంద్రబాబు, వెం కన్న, అరవింద్ చంద్ర,లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను మరియు మా చిరకాల కోరికలైన గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పం చాయతీలుగా మరియు రిజర్వేషన్ ఆరు శాతం నుంచి 10% పెంచిన ఘనతను మరియు గిరిజన పంచాయితీలో మంత్రిగారు చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై BRS పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ రాష్ట్ర డైరెక్టర్ యాకయ్య, జిసిసి మాజీ చైర్మన్ అభిమన్ గాంధీ నాయక్, సర్పంచ్ మహేష్ నాయక్, ఉప సర్పంచ్ నరేష్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పలు పార్టీల నుంచి బీఅర్ఎస్ లోకి చేరికలు

రాయపర్తి: మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పలు పార్టీల నుంచి మంగళవారం బీఅర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిజెపి మైలారం గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ లేతాకుల రంగారెడ్డి, పలు పార్టీల నాయకులు గట్ల యాకాంబ్రం, పరుపాటి శ్రీపాల్ రెడ్డి తదితరులు బీఅర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ లేతాకుల సుమతి యాదవ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, నాయకులు గూడెల్లి వెంకటయ్య, బైరు యాకయ్య, సంధి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ మేడారపు సుధాకర్

పాలకుర్తి, ఎక్స్ ప్రెస్ న్యూస్: స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు మంగళవారం మండల కేంద్రంలోని పద్మశాలి పట్టణ అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పెనుగొండ వెంకటేశ్వర్లు అధ్యక్షుడిగా డాక్టర్ .మేడారపు సుధాకర్, ఉపాధ్యక్షులుగా చిదురాల ధనంజయ,బిర్రు సోమేశ్వర్, ఈగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చిలుక మారి సోమేశ్వర్, కార్యదర్శులుగా రాపోలు రాంబాబు, మాచర్ల సత్యనారాయణ, బైరు భార్గవ్ కోశాధికారిగా కామారపు సత్యం,కార్యవర్గ సభ్యులుగా పెనుగొండ సోమేశ్వర్, చిలుకమారి శ్రీధర్, కూరపాటి శ్రీకాంత్, చిలకమారిఉప్పలయ్య,ఎనగందుల శ్రీనివాస్, రాపోలు గట్టయ్య, చిలుక మారి శివ, చిదురాల దేవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మహిళ సంఘం భవన నిర్మాణ పనుల పరిశీలన

రాయపర్తి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న మహిళ సంఘం భవన నిర్మాణ పనులను మంగళవారం మండల బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. మహిళలు సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకునే సౌకర్యార్థం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణం త్వరగా పూర్తికానునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పిఆర్ ఏఈ కిరణ్, ఐకేపీ ఏపిఎం కిరణ్ కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మంత్రి పిఏ మార్గం సారంగం, రాయపర్తి గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాం చందర్, సీసీ యాదగిరి, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రామ్, నాయకులు రవీందర్ రెడ్డి, గూడెల్లి వెంకన్న, ఎండి అక్బర్, సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

రాయపర్తి: ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని బీఅర్ఎస్ నాయకులు కోరారు. మంగళవారం లైసెన్స్ మేళాకు హాజరైన 200 మందికి లెర్నింగ్ లైసెన్స్ పత్రాలు అందించారు. అనంతరం వారికి భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వు కాశీనాదం, నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, చిన్నాల రాజబాబు, పరుపాటి రవీందర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఇన్చార్జులు ఎండి అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్ల స్వామి, మేడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జై BRS
పాలకుర్తి నియోజకవర్గ BRS అభ్యర్థి
జై జై KCR

నామ్‌కే వాస్తే మండల సభ

దేవరుప్పుల: మండల సమగ్రాభివృద్ధికి దోహదపడే పరిషత్ పాలకవర్గంకు ప్రభుత్వాలు ప్రాధాన్యత తగ్గించడంతో పాలకవర్గాన్ని కాపాడేందుకు నామక్‌వాస్తే మండల సభ నిర్వహించుకోవాల్సిన దుస్థితులు నెలకొన్నాయి. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎపీపీ బస్వ సావిత్రి అధ్యక్షత సర్వసభ్యసమావేశం నిర్వహించగా మెజారిటీ శాఖల అధికారులు, సర్పంచ్‌లు గైర్హాజర్ కావడంతో తూతు మంత్రంగా సభ నిర్వహించడం గమనార్హం. సమావేశంలో జడ్పీటీసీ పల్ల భార్గవి, వైస్ఎంపీపీ విజయ్, ఎంపీడీఓ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

పెద్దవంగర: అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్వాడి టీచర్స్, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు స్వరూప అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వినూత్న రీతిలో నిరసన తెలిపారు. తమ న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులకు ఎంతోకాలంగా పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పదవి విరమణ పొందే ఉద్యోగులకు గ్రాట్యూటీ, పెన్షన్ సౌకర్యాన్ని తెలంగాణలో కూడా అమలుచేయాలన్నారు. రెగ్యులరేషన్, కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రతలాంటి విషయాలను పట్టించుకోవడం లేదన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్లకు టీఏ, డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పెంచుకోవడం శోషణీయం అన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు, ఆయాల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రేణుక, మంజుల, మమత, యాకలక్ష్మి, సరళ, ఝాన్సీ, నీలవేణి, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

22న బహిరంగ వేలం...

పాలకుర్తి: పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయం భువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఈనెల 22న ఉదయం 11గంటలకు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి (అభిషేకం, వాహన పూజ సామగ్రి మినహాయించి) తలనీలాలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ బి.లక్ష్మీ ప్రసన్న తెలిపారు. పాల్గొనేవారు. ఈనెల 21న సాయంత్రం 5 గంటలకు కార్యాలయంలో రూ.1000 చెల్లించి షెడ్యూల్ పొందాలని ఆమె కోరారు.